TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 77 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.11.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## రూ.1100 కోట్ల ప్రభుత్వ భూమిని రక్షించిన హైడ్రా

బంజారాహిల్స్ : అమృత్ తెలంగాణ: నగరంలో పలు చోట్ల ఆక్రమణలను శుక్రవారం హైడ్రా తొలగించింది. ఒకేసారి నాలుగు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 12.50 ఎకరాల మేర ప్రభుత్వ భూమిని కాపాడింది. దీని విలువ రూ. 1100 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10లో మొత్తం 5 ఎకరాల మేర ఉన్న కబ్జాలను తొలగించింది. ఆ భూమి విలువ రూ. 750 కోట్ల వరకూ ఉంటుందని భావిస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 7.50 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోగా.. రంగారెడ్డి జిల్లాలో ప్రజా వసరాలకు ఉద్దేశించిన 680 గజాల స్థలాన్ని హైడ్రా కాపాడింది. ఈ సందర్భంగా శుక్రవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరాలను వెల్లడించారు.

షేక్‌పేట్ మండలంలోని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో పార్థసారథి అతని కుమారుడు విజరు కలిసి తప్పుడు (ఫేక్ సర్వే) నెంబర్ (403/52)తో ప్రభుత్వ భూమి కొట్టేసే ప్రయత్నం చేశారు. అక్కడ 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో జలమండలికి 1.20 ఎకరాలను గతంలో ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆ భూమి తమదేనంటూ కబ్జా చేసిన పార్థసారథి అతని కుమారుడు విజరు గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీలి రంగు రేకులకు తెల్ల రంగు వేశారు. ల్యాండ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, సీసీ కెమెరాలు అమర్చి పెంపుడు కుక్కలు, బౌన్సర్లను పహారాగా ఏర్పాటు చేసుకున్నారు. ఆ భూమిలోకి ఏ ఒక్కరూ వెళ్లకుండా ఉండేలా సొంత భూమిలా కబ్జా చేశారు. ప్రభుత్వ సెలవుల సమయంలో అక్కడ నిర్మాణాలు చేపట్టడాన్ని గమనించిన వాటర్ బోర్డు,



రెవెన్యూ విభాగం అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. జలమండలికి కేటాయించిన 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ కోర్టుకెక్కిన పార్థసారథి ఈ విషయాన్ని న్యాయస్థానంలోనే తేల్చుకుంటామని స్థానికులను బెదిరించేవాడు. కోర్టులో వివాదం ఉంటుండగా మొత్తం 5 ఎకరాల భూమిని తన ఆధీనంలోకి తీసుకొని అందులో షెడ్డులు నిర్మించుకున్నాడు. ప్రభుత్వ భూమినే అడ్డాగా చేసుకుని మద్యం సేవించి పలువురిని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో పార్థసాథిని విచారిస్తే క్రిమినల్ రికార్డు వెలుగు చూసిందని కమిషనర్ తెలిపారు. వాస్తవంగా 403 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే 403/52 బై నంబర్ వేసి ఆక్రమణలకు పార్థసారథి పాల్పడినట్టు నిర్ధారణ అవడంతో అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ అతను క్లెయిమ్ చేస్తున్నట్టు నిర్ధారించారు. ఈ మేరకు భారీ పోలీస్ బందోబస్తు మధ్య పార్థసారథి వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపలున్న షెడ్డులను హైడ్రా తొలగించి ఐదు ఎకరాల ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకున్నారు. హైడ్రా నేతృత్వంలో 5 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

పార్కు స్థలంలో ఆక్రమణ..

మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం మహాదేవపురంలో పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నట్టు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా క్షేత్రస్థాయిలో విచారించి శుక్రవారం చర్యలు తీసుకుంది. 3.50 ఎకరాల మేర పార్కు స్థలంలో ఆక్రమణలను తొలగించింది. మేడ్చల్ విలేజ్ ఏజీ ఆఫీసు ఉద్యోగులకు చెందిన హౌసింగ్ సొసైటీ లే ఔట్‌లో కూడా పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన 3 ఎకరాల ల్యాండ్ కబ్జాకు గురి కాగా హైడ్రా ఆక్రమణలను తొలగిం చింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం తట్టి అన్నారం విలేజ్ శ్రీలక్ష్మి గణపతి కాలనీలోని 680 గజాల మేర విస్తరించిన పార్కు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఇందులో 270 గజాల ప్లాట్ తనకుందంటూ పార్కు స్థలంలోనే పాగా వేసేందుకు ప్రయత్నించగా స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్రస్థాయిలో విచారించిన దరిమిలా పార్కు స్థలాన్ని మొత్తం కాపాడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.

## డిజిటల్ అగ్రికల్చర్‌తో నూతన ఒరవడి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'డిజిటల్ అగ్రికల్చర్'తో తెలంగాణ వ్యవసాయంలో నూతన ఒరవడి తేవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. పర్యావరణానికి మేలు చేసేలా స్మార్ట్ వ్యవసాయం చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జర్మనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రతినిధులు 'డిజిటల్ అగ్రికల్చర్ తెలంగాణ రోడ్‌మ్యాప్' పత్రాన్ని మంత్రికి వారు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'ఏఐ, ఎల్‌వోటీ ఆధారిత వ్యవసాయ సేవలతో ఎరువులు, పురుగుమందుల వినియోగా న్ని తగ్గించాలి. పంజాబ్‌లా మరో క్యాన్సర్ రాష్ట్రంగా మన తెలంగాణ మారకూడదు. నేల ఆరోగ్యాన్ని కాపాడటం, రైతు ఆదాయాన్ని పెంచడం, పర్యావరణానికి అనుకూలమైన వ్యవసాయమే మన లక్ష్యంగా ఉండాలి' అని సూచించారు. జర్మనీ–భారత్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన ప్రపంచంలోని తొలి ఐటీయూ ప్రామాణిత డిజిటల్ వ్యవసాయ యూజ్‌కేస్‌ను వేములవాడలో విజయవంతంగా అమలు చేసినట్టు జర్మనీ ప్రతినిధులు వివరించారు. ఉపగ్రహ, డ్రోన్, సెన్సర్ ఆధారిత ఈ మోడల్ ద్వారా నేలలోని ఎన్‌పీకే సూక్ష్మ పోషకాల లభ్యత విశ్లేషణ చేసి, అవసరమైన ఎరువుల పరిమాణాన్ని మాత్రమే సిఫారసులు చేస్తున్నామన్నారు. ఏఐ ఆధారిత పంటల గుర్తింపు మోడల్, ఉపగ్రహ డేటాతో సబ్సిడీలు, బీమా, రుణాల పారదర్శక పంపిణీ వంటి అంశాలను కూడా మంత్రికి వివరించారు. సమగ్ర డిజిటల్ వ్యవసాయ ప్లాట్ ఫార్మ్‌ను రూపొందించి, రైతులు, పరిశోధకులు, విద్యార్థులందరూ ఉపయోగిం చుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి, డాక్టర్ రఘు చాలిగంటి, డాక్టర్ సెబాస్టియన్ బోసె, యాన్–క్రిస్టియన్ రెడ్‌లిచ్, పీజేటీఎస్ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జానయ్య, టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతాం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్ బీ నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్‌కు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు రామ్‌కోటి 350 మంది అనుచరులతో కలిసి శుక్రవారం తెలంగాణ జాగృతిలో చేరారు. కవిత వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాగృతి అంటేనే పోరాటాల జెండా అని చెప్పారు. అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతామని తెలిపారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లిన గర్భిణులకు కేసీఆర్ కిట్‌తో పాటు ఆర్థిక సాయం అందించేవారనీ,. కాంగ్రెస్ వచ్చాక అది బంద్ అయ్యిందని చెప్పారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదనీ, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారికి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి పాల్గొన్నారు.

## డీఎస్సీ కష్టమే !




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పట్లో రావడం కష్టమేనని తెలుస్తున్నది. విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) ప్రకారం ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిని చూస్తే టీచర్ల సంఖ్య అధికంగా ఉన్నట్టు గణాంకాలున్నాయి. దీంతో ఉపాధ్యాయ నియామకాల పట్ల ప్రభుత్వం సుముఖంగా లేదని తెలుస్తున్నది. రాష్ట్రంలో విద్యార్థుల నిష్పత్తితో చూస్తే ఉపాధ్యాయుల సంఖ్య ఇప్పటికే ఎక్కువగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తున్నది. దీంతో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పట్లో వచ్చేది కష్టమేనని తెలుస్తున్నది. ఇది ఉపాధ్యాయ అభ్యర్థులకు నిరాశ కలిగించే అంశం. అయితే రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీలున్నాయి. ప్రతినెలా ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. ఇటీవల 3,844 మంది ఉపాధ్యాయులకు పదోన్న తులను ఇచ్చింది. ఇలా ఉపాధ్యాయ ఖాళీలు సుమారు పది వేల వరకు ఉంటాయని తెలుస్తున్నది. ఖాళీలున్నప్పటికీ విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిని గమనిస్తే ఎక్కువ మంది టీచర్లు పనిచేస్తున్నారని అధికారులు గుర్తించారు. అంటే ఉపాధ్యాయ ఖాళీలున్నా భర్తీ చేయకుండా అవసరం ఉన్న చోటకి సర్దుబాటు చేస్తున్నారు. రాష్ట్రంలో 12,994 ప్రభుత్వ పాఠశాలల్లో మిగులు ఉపాధ్యా యులు 21,140 మంది ఉన్నారు. అయితే 7,364 బడుల్లో 15,611 మంది ఉపాధ్యా యుల కొరత కూడా ఉన్నట్టు పాఠశాల విద్యాశాఖ గుర్తించింది. రాష్ట్రంలో 24,227 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన జీవోనెంబర్ 25 ప్రకారం రాష్ట్రంలో 99,076 మంది ఉపాధ్యాయులే అవసరం. అయితే రాష్ట్రంలో 1,04,605 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అంటే అదనంగా 5,529 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ గుర్తిం చింది. రాష్ట్రంలో 16,448 ప్రాథమిక పాఠశా లలున్నాయి. వాటిలో 40,571 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 9,221 బడుల్లో 11,232 మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్నట్టు గుర్తించింది. అయితే 2,009 పాఠశాలల్లో 2,528 ఉపాధ్యాయుల కొరత ఉందని గణాంకాల్లో ప్రకటించింది. రాష్ట్రంలో 3,102 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 12,823 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 1,519 బడుల్లో 2,144 మంది ఉపాధ్యాయులు అదనంగా పనిచే స్తున్నట్టు గుర్తించింది. అయితే 2,399 పాఠశా లల్లో 7,091 మంది ఉపాధ్యాయుల లోటు ఉందని తెలిపింది. ఇక 4,677 ఉన్నత పాఠశా లల్లో 51,211 మంది ఉపాధ్యాయులు పనిచే స్తున్నారు. 2,254 బడుల్లో 7,764 మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్నట్టు విద్యాశాఖ గుర్తించింది. అయితే 2,956 పాఠశాలల్లో 5,992 ఉపాధ్యాయుల కొరత ఉందని వివరించింది.

## అందని కోర్టు కాపీ




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ:'స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో.. న్యాయస్థానం నుంచి తీర్పునకు సంబంధించిన పూర్తి స్థాయి కాపీ వచ్చిన తర్వాత స్పందిస్తాం.. ఆ తర్వాత కార్యాచరణ ప్రకటిస్తాం%ౌ%' గురువారం రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఇచ్చిన వివరణిది. కానీ శుక్రవారం ఎలాంటి కాపీ తమకు అందకపోవటంతో ముఖ్యమంత్రి కార్యాలయం, పంచాయతీరాజ్‌శాఖ, ఎస్ఈసీ మల్లగుల్లాలు పడుతున్నాయి. నిన్నటిదాకా ఎన్నికలు పెడదాం.. స్థానికంలో పాగా వేద్దాం.. అంటూ హడావుడి చేసిన అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు ఇప్పుడు సందిగ్దంలో పడ్డారు. 'హైకోర్టు కేసును వాయిదా వేసిన నేపథ్యంలో నెలన్నరపాటు ఎదురు చూపులు తప్పేట్టు లేదు%ౌ%' అని ప్రభుత్వం భావిస్తోంది.

వాస్తవానికి హైకోర్టు తీర్పుకు సంబంధించిన పూర్తి కాపీ శుక్రవారమే ప్రభుత్వానికి అందాల్సి ఉంది. అయితే దాన్ని నేరుగా ముఖ్యమంత్రికే అందిస్తారని తెలిసింది. మంత్రులకు కూడా దాన్ని ఇవ్వబోరని సమాచారం. కాగా సీఎం రేవంత్ శుక్రవారం నిజామాబాద్ పర్యటనకు వెళ్లొచ్చారు. ఆయన అందుబాటులో లేకపోవటంతోనే కాపీని అందించలేదని హైకోర్టు వర్గాలు పేర్కొన్నాయి. ఈ కారణం రీత్యానే ఇటు ముఖ్యమంత్రి కార్యాలయంగానీ, అటు పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులుగానీ, ఎస్ఈసీ గానీ దీనిపై స్పందించలేదు. అయితే సీఎం రేవంత్ రెడ్డి %ౌ%లోకల్ ఫైట్‌పై అందుబాటులో ఉన్న మంత్రులు, కాంగ్రెస్ సీనియర్లు, తన సన్నిహితులతో సమాలోచనలు చేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా ఆయన 'యూనియన్ ఆఫ్ ఇండియా (కేంద్ర ప్రభుత్వం)–ఇంద్రసహానీ' కేసును ప్రత్యేకంగా ప్రస్తావించారు. మహారాష్ట్రలో బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చినప్పుడు ఈ కేసుపై సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. కేవలం విద్య, ఉద్యోగావకాశాలకు సంబంధించి మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు పెంచుకోవచ్చంటూ సుప్రీం ఉటంకించిన విషయాన్ని ఈ సందర్భంగా న్యాయ నిపుణులు సీఎం దృష్టికి తీసుకుపోయారు.

స్థానిక సంస్థలకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనుకున్న 27 శాతం రిజర్వేషన్లను కోర్టు కొట్టివేసిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎలా ముందుకెళదామంటూ సీఎం రేవంత్ న్యాయ నిపుణులను అడిగినట్టు సమాచారం. ఇప్పుడున్న పరిస్థితుల్లో హైకోర్టు చెప్పినట్టు ఆరు వారాల వరకూ ఆగటం తప్ప వేరే మార్గం కనబడటం లేదని వారు వివరణిచ్చారు. ఈ అంశాలన్నింటిపై చర్చించి, ఒక నిర్ణయానికి రావటానికి వీలుగా త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం భావిస్తున్నారు.

## బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే 'స్థానిక' ఎన్నికలు..




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు.

## వచ్చే సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి జిల్లా పాలనాధికారి రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం, వచ్చే సోమవారం తేదీ 13-10-2025 నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం (Collectorate Conference Hall) లో యథావిధిగా ప్రజావాణి నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రజల వినతులను స్వీకరించేందుకు ప్రజావాణి ని మళ్లీ యధావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## జన సురక్ష సాచురేషన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పన.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జన సురక్ష సాచురేషన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పన. శుక్రవారం దస్తురాబాద్ మండలంలోని అకొండపేట గ్రామంలో, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో జన సురక్ష సాచురేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు, మహిళా స్వయం సంఘాలకు ఆర్థిక భాగస్వామ్యం, జన్ ధన్ ఖాతాలు, కేవైసీ ప్రాముఖ్యత, రుణాలు, సైబర్ నేరాలు, అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకు అధికారులు, మహిళా స్వయం సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం తోనే సమాజం అభివృద్ధి. -సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 10: ప్రతి ఒక్కరూ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ గదిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన ఆయన మాట్లాడుతూ, రోజు,రోజుకి పెరుగుతున్న యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక రోగులకు వికలాంగులకు చట్టపరమైన అనేక హక్కులు ఉన్నాయని, వారిపై వివక్ష చూపితే చట్ట ప్రకారం శిక్షార్హులు అని వివరించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్,బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయాలు రేపు 11.10.2025 రోజు కూడా దరఖాస్తులు తీసుకోబడతాయి.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లాలోని (47) మద్యం దుకాణాలకు 2025-2027, (i.e. 01.12.2025 to 30.11.2027 ) రేపు అనగా 11.10.2025 నాడు కార్యాలయానికి సెలవు లేదని మద్యం షాపుల కేటాయింపు కోసం దరఖాస్తులు దాఖలు చేయాలని శ్రీ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ, నిర్మల్ తెలిపారు. దరఖాస్తు దారులు దరఖాస్తులను కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలిపారు.

దరఖాస్తులను అక్టోబరు 18 వరకు స్వీకరణకు గడువు ఉంది.

అక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ

పద్ధతి లో డ్రా ద్వారా ఎంపిక చేస్తారు. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు.

ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చేయాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్షలు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి.

ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉంటుంది.

ఒకరు ఎన్ని మద్యం దుకాణాలకైనా దరఖాస్తులను వేయడానికి అవకాశం కల్పించారు.

డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్ అధికారి, నిర్మల్ పేరు మీద ( District Prohibition and Excise Officer లేదా Commissioner Prohibition and Excise, Telangana at Hyderabad " పేరున తీయాల్సి ఉంటుంది.

దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్-అధికారి నిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని,IDOC, కలెక్టరేట్, నిర్మల్ లొ దాఖలు చేయాలని ఒక ప్రకటన లొ తెలిపారు.

మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఈ దిగువ ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు. Md. Abdul Razak, Excise Superintendent, DP&EO, Nirmal. 8712658774,

Sri. Nazeer Hussain, CI Bhainsa 8712658790,

Sri. N. Rangaswamy, CI Nirmal. 8712658791.

From. Md. Abdul Razak, District Prohibition and Excise Officer, Nirmal.

## టి.యు.డబ్ల్యూ.జే(ఐజేయు)జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా లోక రమణారెడ్డి ఎన్నిక



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 10 ఇబ్రహీంపట్నం మండలం సీనియర్ పాత్రికేయులు లోక రమణారెడ్డి టి. యు .డబ్ల్యు జే. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు, రమణారెడ్డి ఎన్నిక పట్ల పలువురు పాత్రికేయులు హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు

## ప్రత్యేక తనిఖీలు - 10 వాహనాలు సీజ్

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: సిరిసిల్ల పట్టణములో రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 10 వాహనములను సీజ్ చేశారు. వాహనముల పత్రాలు లేని అధిక లోడ్ తీసుకువెళుతున్న వాహనాలను సీజ్ చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో టాక్స్ కట్టకుండా ఫిట్నెస్ లేకుండా , బీమా పత్రాలు పొల్యూషన్ సర్టిఫికెట్. పర్మిట్ లను వాహనమునకు సంబంధించి అన్ని పత్రాలను వాహనం వెంట పెట్టుకోవాలని వారు పేర్కొన్నారు. ఎవరైతే టాక్స్ కట్టకుండా రోడ్డుపై వాహనములను తిప్పిన వారి వాహనములకు 200% అపరాద పన్నుతో టాక్స్ కట్టవలసి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగతంగా వాడే ద్విచక్ర వాహనములు మరియు కార్లు వాటి కాల పరిమితి మొదట తీసుకున్న సంవత్సరం నుండి 15 సంవత్సరముల వరకు ఉంటుందని తెలిపారు. ఇలా 15 సంవత్సరములు దాటిన సొంత వాహనములు గ్రీన్ టాక్స్ చెల్లించి 5 సంవత్సరాలు వాహనం లను పునరుద్ధరించుకోవాలనీ అధికారులు వివరించారు. లేనట్లయితే సొంతానికి వాడుకొనే ద్విచక్ర వాహనాలు,కార్లు సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ప్రతీ వాహనము కు ముందు వెనుకాల ఒరిజినల్ రెడియం స్టిక్కర్స్ అతికించుకోవాలని, ట్రాక్టర్ ట్రైలర్ వాహనములకు రెడియం తప్పని సరిగా ఉండాలన్నారు రెడియం లేని వాహనాలకు 1000 రూపాయల నుండి 2000 రూపాయల వరకు జరిమాన విధిస్తామని తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం ఉంటాయన్నారు. తనిఖీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా మోటారు వాహనముల తనిఖీ అధికారి గంధం వంశీధర్, సహాయక మోటారు వాహనముల అధికారి పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగం గా శుక్రవారం అదనపు కలెక్టర్ కార్యాలయం , పెన్ గంగ భవన్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ ఈ చట్టం పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, RTI చట్టం ను సమర్ధవంతంగా నిర్వహించాలాన్నారు సమాచార హక్కు (RTI) చట్టం, 2005, ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టం గా ఉందని ప్రభుత్వం నుండి సమాచారం పొందే హక్కు గురించి పౌరులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు RTI వారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు

.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఉంటారన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారుఈ సమావేశం లో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## పత్తి పంట కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.












అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పత్తి పంట కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియను నిర్ణిత సమయానికి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అన్నారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్ లైన్ స్లాట్ బుకింగ్ కోసం కపాస్ కిసాన్ యాప్ ను వినియోగించాలని తెలిపారు. ఈ యాప్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. రైతులకు కపాస్ కిసాన్ అప్లికేషన్ వినియోగం గురించి విస్తృత అవగాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు 1800 599 5779 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించవచ్చునని చెప్పారు. 8897281111 వాట్సప్ నెంబర్ను సంప్రదించడం ద్వారా రైతులు పత్తి అమ్మకాలపై వివరాలను తెలుసుకోవచ్చని వివరించారు. రైతులకు వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందించాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి అన్ని విషయాలు తెలపాలని పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అన్ని వసతులు ఉండాలని వివరించారు. అగ్నిమాపక పరికరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. వే బ్రిడ్జిలకు నిర్ణీత గడువులలో స్టాంపింగ్ వేయించుకోవాలని చెప్పారు. పంటలు అమ్మగానే రైతులకు నిర్నిత గడువు లోపల డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నిందితునికి 8 సంవత్సరాల జైలు శిక్ష

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 10 కేసు వివర్లోనికి వెళ్తే .. నిజామాబాద్ జిల్లా, రెంజెర్ల మండలం, వీరన్నగుట్ట గ్రామ ను కి చెందిన ర్యాపని చెన్నయ్య యొక్క కూతురు గుంబే పావని ఏ గంగామణి ని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుంబే భానుతో వివాహం జరిగింది. కొంత కాలం తరువాత భాను 20,000 రూపాయల అదనపు కట్నం తీసుకొని రమ్మని పావని ని శారీరకంగా, మానసికంగా వేదించసాగాడు. కుల పెద్దలు సమక్షం లో పంచాయితీ జరిపిన భాను ప్రవర్తనలో మార్పు రాకపోగా పావని ని మరింత వేధించడం మొదలుపెట్టాడు. ఈ యొక్క వేధింపులు భరించలేక, పావని ఏ గంగామణి తన జీవితం పై నిరాశతో, మే 3, 2019న ఉదయం 10:00 గంటలకు లక్ష్మీపూర్ తన అత్తమామ ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోగా ఆసుపత్రికి తరలించే మార్గమధ్యలో చనిపోవడం జరిగింది. మృతురాలి తండ్రి ర్యాపని చెన్నయ్య ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ని%శీ%దితుడు అయిన గుంబే భాను,30 సం ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన తరువాత నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 8 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ జడ్జ్ రత్న పద్మావతి ఈ రోజు తీర్పు వెలువరించారు. కేస్ లో నిందితుకి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం అప్పటి ఇన్వెస్టిగేషన్ డిఎస్పిలు.వెంకటరమణ, %ూ%.వెంకటరమణ ,అప్పటి ఎస్.ఐ సతీష్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ మరియు కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# మెటా ఫ్రాడ్ కేసులో నిందితుల అరెస్ట్

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 10 పట్టణంలో కొందరు మెటా ఫ్రాడ్ ప్రో అనే అప్ ను క్రియేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని, అదేవిదంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు, విధేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో జగిత్యాలకు చెందిన A-1 కస్తూరి రాకేష్ కుమార్ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేసినారు. ఇట్టి డబ్బులను క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి పెద్ద మొత్తం లో లాబాలను ఆశించవచ్చు అని A-1 కస్తూరి రాకేష్ కుమార్ కొడిమ్యాలకు చెందిన A-2 సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, A-3 . వీరబత్తిని రాజు లతో కలిసి మూకుమ్మడిగా కొడిమ్యాలకు చేంధిన ముగ్గురు వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని మరియు గోవా, సింగపూర్, దుబాయ్ వంటి దేశాలకు ఉచితంగా టూర్ పంపిస్తామని ఆశ చూపి ఎటువంటి డబ్బులు వారికి ఇవ్వకుండ మోసం చేసినారు, మెటా ఫ్రాడ్ అనే అప్ ని కూడ క్లోజ్ చేయగా, పెట్టుబడి పెట్టిన అనేక మంది బాధితులు నష్టపోయినారు. ఇందుకు గాను కొడిమ్యాల కు చెందిన బాధితురాలు పిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు 318(4), 316(2), r/w 3(5) BNS, Sec 5 ,Act-1999 Sec 3 & 4 of the Prize Chits & Money Circulation Schemes (Banning) Act-1978 కింద కేసు నమోదు చేసి A-2 . తిరుపతిరెడ్డి A-3 . రాజు లను తేదీ 08-10-2025 రోజున అరెస్ట్ చేసి కోర్ట్ కు పంపించనైనది, ఇన్వెస్టిగేషన్ లో భాగంగా A-1 . రాకేష్ కుమార్ ను ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. A-1 రాకేష్ కుమార్ ను అరెస్ట్ చేసే సమయం లో తోసిబా లాప్ టాప్, లక్ష రూపాయల నగతు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్స్, ఏటీఎం కార్డ్స్ క్రెడిట్ కార్డ్స్ సీజ్ చేసినారు. కావున ప్రజలేవరు గొలుసు కట్టు వ్యాపారం పేరుతో క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి అధిక మొత్తంలో లాబాలను అందిస్తామని మరియు విదేశీ టూర్లకు పంపిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు సూచించారు.




నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

నిందితుల పేర్లు:

A-1. కస్తూరి రాకేష్ కుమార్ తండ్రి:మోహన్, వయసు 50 సం, జగిత్యాల టౌన్

A-2. సింగిరెడ్డి తిరుపతి రెడ్డి తండ్రి: ఎల్లారెడ్డి, వయస్సు:49 సం.లు కొడిమ్యాల గ్రామం.

A-3. వీరబత్తిని రాజు తండ్రి:గంగాధర్, వయస్సు:45సం.లు, కొడిమ్యాల గ్రామం.

ఈ యొక్క మీడియా సమావేశంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, కోడిమ్యల ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

# అల్లాడి మైండ్ క్లినిక్ లో ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం...

## పిల్లలకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించి ఉచిత వైద్యం అందించి కలరింగ్ పెయింటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించిన డాక్టర్ సురేష్ అల్లాడి,....



పిల్లలకు కలరింగ్ పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా అక్టోబర్ 10 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలో నీ ప్రముఖ మానసిక వైద్యులు సురేష్ అల్లాడి, అల్లాడి మైండ్ క్లినిక్ లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 12 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత వైద్యం అందించి పెయింటింగ్, కలరింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 10 ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటాము. 1992 లో మొదటిసారిగా డబ్ల్యుహెచ్వో , ప్రపంచ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ సంయుక్తంగా ప్రారంభించాయి. దీని ముఖ్య ఉద్దేశం ప్రపంచ వ్యాప్తంగా మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించడం, అపోహలు తొలగించడం, మానసిక రోగులకు అవసరమైన మద్దతు ఇవ్వడం. ఈ యేడాది థీమ్ " అందుబాటులో అత్యవసర, విపత్తు పరిస్తితుల్లో మానసిక ఆరోగ్య సేవలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది విస్డం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



పిల్లలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ సురేష్ అల్లాడి,

# ప్రతి సభ్యుడు యూనియన్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

## ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు తోడ్పడాలి
## ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు యూనియన్ లో సభ్యత్వం కల్పిస్తాం
## టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 10 టియూడబ్ల్యూజే ఐజేయు లో సభ్యత్వం పొందిన ప్రతి సభ్యుడు యూనియన్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని టియూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల జగిత్యాల పట్టణ ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టియూడబ్ల్యూజే ఐజేయులో సభ్యత్వ నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు. అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కు సభ్యత్వం కల్పిస్తామన్నారు. నవంబర్ 10 లోపు జిల్లాలో సభ్యత్వం పొందిన జర్నలిస్టులందరికీ ఐడి కార్డులు ఇవ్వనున్నట్టు వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు ప్రతి సభ్యుడు తోడ్పడాలని సూచించారు. ధర్మపురి, కోరుట్ల పట్టణాల్లోని ప్రెస్ క్లబ్ ల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్ళామని, వారి ఆదేశాల మేరకు స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా ఉప కమిటీలను త్వరలోనే



ఎన్నుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన లోక రమణా రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షునిగా నియమిస్తూ కమిటీ తీర్మాణించింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి,




బోసిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



బెంబెరలో బాధిత కుటుంబానికి పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా తానూర్ అక్టోబర్ 10 అమృత్ తెలంగాణ తానూర్ మండలం లోని బోసి గ్రామానికి చెందిన స్వర్గీయులు మాజీ సర్పంచ్ తోటవాడ్ సీతారాం, సతీమణి తోటవాడ్ భాగీరథ బాయి, అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వెళ్లి వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఆయన వెంట, మాజీ జడ్పీటీసీ ఉత్తం భలే రావు, మాజీ ఎంపీటీసీ శంకర్, మాజీ సర్పంచ్ అబ్దుల్ గని రాజన్న విడిసి అధ్యక్షులు రోగల్ బాలాజీ, విడిసి ఉపాధ్యక్షులు గంగాధర్, నరసయ్య, డీలర్, టక్కన్ హన్మండ్లు , బ్యాగల్ రఘునాథ్, బాయి నాగేష్, అల్లకొండ సత్యనారాయణ , ముంకేవార్ సాహెబ్ రావు నందగావ్, అడ్ల సాయినాథ్, గాడే లాచారం నర్సపోల్ల మోహన్ తది తరులు పాల్గొన్నారు



బోల్సా లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

# బాల శంకర్ కృష్ణ సేవలు ...యువతకు ఆదర్శనీయం : ఆదిలాబాద్ ఎంపీ నగేష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బాల శంకర్ కృష్ణ సేవలు ...యువతకు ఆదర్శనీయం, ౹౹ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త బాల శంకర్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక తరంగిణి గార్డెన్స్ లో బర్తే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ హాజరై... శాలువాతో సన్మానించి... ఆయన మాట్లాడుతూ... వివేకానంద స్వామి అడుగుజాడల్లో సేవా కార్యక్రమాలలో ముందుండి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న బాల శంకర్ కృష్ణ సేవలు నేటి యువతకు ఆదర్శనీయమని.. సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.. సేవ పదంలో ప్రతి సారి కొత్త అధ్యాయనికి శ్రీకారం చూడుతూ... గత 25సంవత్సరాలనుండి ఎన్నో సామజిక కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్న,యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు, శ్రీ అంజనీపుత్ర చిరంజీవి సేవ సమితి జిల్లా అధ్యక్షుడు, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ గా కొనసాగుతున్న యువకుడు,ఉత్సాహవంతుడు, సామాజిక కార్యకర్త బాలశంకర్ కృష్ణ తన 45వ జన్మదిన కార్యక్రమం జరిగింది. గత కొద్ది సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అనేకమంది కి ఆదర్శంగా నిలిచారు. వివిధ సామాజిక సేవా రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ సందర్భంగా యువజన సంఘాల సమితి సభ్యులు అతని సేవలను గుర్తిస్తూ ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు....అలాగే డిస్టిక్ విజలెన్స్ %డ%మానేటరింగ్ సభ్యులు గా నియమితులైన కృష్ణ కి సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమం లో యువజన సంఘాల సమితి అధ్యక్షులు ఉరే



గణేష్, గౌరవ అధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్, ముఖ్య సలహా దారులు బైరి సాయన్న,బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, దళిత సంఘాల నాయకులు మల్యాల మనోజ్ కుమార్, భీమ్ రావ్, నక్క రాందాస్,వివిధ స్వచ్ఛంద సంఘాల అధ్యక్ష ఉపాధ్యాక్ష ప్రధాన కార్యదర్శులు సిరాజ్ చరణ్ పాసపుల రాజు గౌడ్, ఉదయ్, రాజు మాస్క్. పాటోడీ,. నారాయణ సిండే, పొట్టిపెల్లి విజయ్, శశికళ చౌహన్. గంగాధర్, సిరాజ్, అర్ఫాత్ ఖాన్, నగేష్ దూస తది తరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# గోదూరు అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం, అన్నప్రసరణ

## బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగించాలి
## పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 10 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు నాల్గవ రెండవ అంగన్వాడి కేంద్రాలలో పోషన్ మాసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను ముర్రు పాలు, పోషకాహార విలువలను ఆహార సమతుల్యతల గురించి తల్లులకు, బాలింతలకు, అంగన్వాడి కార్యకర్తలు ఈశ్వరి, భాగ్యవతి వివరించారు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పిస్తూ 6 నెలలు నిండిన పిల్లలకు అనుబంధ ఆహారం మొదలు పెడుతూ అన్న ప్రసరణ, మూడు సంవత్సరాలు నిండిన వారికి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు అంగన్వాడి కార్యకర్తలు ఈశ్వరి, భాగ్యవతి ,ఆయాలు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి నీ బదనానం చేయడం సరైన పద్ధతి కాదు ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిలా చైర్మన్ గోవింద్ నాయక్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో hote బీసీలకు 42% రిజర్వేషన్లపై హై కోర్టు స్టే విధించడంపై ప్రతిపక్షాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బద్నాం చేస్తూ విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బానవత్ గోవింద్ నాయక్ శుక్రవారం మాట్లాడుతు బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పిస్తే ఓర్చుకోలేని పార్టీలు బి.ఆర్.ఎస్. మరియు బీజేపీ పార్టీలు. బీసీలకు 42% రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడం రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనం...బీసీలకు సమాన వాటా కల్పించాలనుకోవడం తప్పా...బీసీలకు రాజకీయ పదవులు దక్కాలని కోరుకోవడం రేవంత్ రెడ్డి తప్పా...

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ వాటా కావాలని గవర్నర్ గారిని కోరితే ఎందుకు ఆమోదం తెలపలేదు..బీజేపీ పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారే బీసీ అని చెప్పి ఇప్పుడు బీసీలకు రాజకీయ వాటా ఎందుకు కల్పిస్తలేదు...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద విరుచుకుపడుతున్న బి.ఆర్.ఎస్.పార్టీ బీజేపీ ఆమోదం తెలుపలేదు అని ఎందుకు ప్రశ్నించట్లేదు..ఇకనైనా బీసీల కొరకు పోరాడిన ఏకైక వ్యక్తి రేవంత్ గారు..బీసీ సంక్షేమం కోసం కొత్త ఆవిష్కరణలతో నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి గారు...ఇకనైనా బీజేపీ మరియు బి.ఆర్.ఎస్.పార్టీలు తమ డ్రామాలను ఆపాలని గోవింద్ నాయక్ హెచ్చరించారు..



# అడవులు వన్నె ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత కావాలి

జన్నారం అమృత్ తెలంగాణ: జన్నారం అటవీ డివిజన్లో వైల్డ్ లైఫ్ పీసీసీఎఫ్ ఏలుసింగ్ మేరు పర్యటించారు. జన్నారం వచ్చిన ఆయనకు ఎఫ్ పీటీ శాంతరాం, డీఎఫ్ వో శివ్ ఆశిష్ సింగ్, ఎఫ్డీవో రామ్మోహన్ మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇందన్పల్లి రేంజ్లోని కావ్వాల్ సెక్షన్ పాలఘోరి ప్రాంతంలో పర్యటించారు. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ఆదివాసీ గిరిజనులు గుడిసెలు వేసిన ప్రాంతంలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. అక్కడ అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం జన్నారంలో గేట్ నం బర్ 1 నుంచి సఫారి ద్వారా బైసన్ కుంట, గొండు గూడ బేస్ క్యాంపులో పర్యాటకులు వెళ్లే ప్రాంతాన్ని పరిశీలించారు. అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, చేపట్టిన అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచ నలు చేశారు. రేంజ్ అధికారులు సుష్మారావు, శ్రీధ రచారి, మమత, సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేస్తోన్న కాంగ్రెస్

**ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచన లేకపోవడంతోనే రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారు**
**అంశంపై పలువురు కోర్టును ఆశ్రయిస్తారని ప్రభుత్వానికి తెలియదా..?**
**22 నెలల నుంచి బీసీ రిజర్వేషన్ కొరకు ఢిల్లీలో ఎందుకు కొట్లాడలేదు..?**
**బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్**




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన లేకపోవడంతోనే రిజర్వేషన్ల పేరిట డ్రామాలు అడుతోందని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ అన్నారు. రిజర్వేషన్ల స్టే పై ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రిజర్వేషన్ల పేరిట బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తోంది అన్నారు. 22 నెలల కిందటే బిసి రిజర్వేషన్ గురించి ప్రస్తావించిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాకుండా గల్లీలో ఎందుకు కొట్లాడుతున్నారని ప్రశ్నించారు. 22 నెలల సమయంతో ఢిల్లీలో ఫలితం కనిపించేది కాదా..?? అని ప్రశ్నించారు. స్థానిక ప్రజలు కాంగ్రెస్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పసిగట్టిన రేవంత్,ఎన్నికలు ఆపాలనే ఇలాంటి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ లకు నిజంగా రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వనికి ఉండి ఉంటే గత 22 నెలల కాలం నుంచి ఢిల్లీలో ఎందుకు కొట్లాడలేదు..రిజర్వేషన్లపై పలువురు కోర్టుకు వెళ్తారని ప్రభుత్వం ఆ మాత్రం పసిగట్టకుండానే నిర్ణయం తీసుకుంటుందా..?? ఇంతటి కన్ఫ్యూజన్ లో ఏ ప్రభుత్వమైనా ఎన్నికలు నిర్వహిస్తుందా, ఇది కేవలం 6 గ్యారంటీల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఆడిన ఎన్నికల డ్రామా అని మండిపడ్డారు. బిసి బిల్లుకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపిన బిల్లుకు చట్టబద్దత సాధించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం మానేసి 6 గ్యారంటీలు అమలు చేస్తూ,బీసీ లకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు..కాంగ్రెస్ పని ఖతమైందనిప్రజలు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు.

# రౌడీ షీటర్ల, సస్పెక్ట్ షీటర్ల ప్రవర్తనను ప్రతివారం పరిశీలించాలి.

**శాంతి భద్రతలకు ఇబ్బందులు కలిగించే వారి వివరాలు తీసుకొని బైండోవర్ చేయాలి**
**విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధులు కీలకం.**
**సన్మార్గంలో ఉన్న, ప్రవర్తన మార్చుకున్న రౌడీలపై, రౌడీ షీట్ ఎత్తివేసాల చర్యలు చేపట్టాలి.**
**జిల్లాలో ఉన్న గన్ లైసెన్సులపై సమీక్ష.**
**నేర పరిశోధనలో మరింత అప్రమత్తతో విధుల నిర్వహణ.**
**ప్రతి ఒక్క నిందితుడి వేలిముద్రలను సేకరించి నమోదు చేయాలి.**
**గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లా నిర్మాణానికి కృషి.**
**ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు మరియు ఇంద్రవెల్లి నందు రెండు సబ్ డివిజన్లతో వేరువేరుగా సమీక్ష సమావేశం.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అమాయక ప్రజలను వేధించే, హింసించే మరియు వారి వద్ద దౌర్జన్యంతో డబ్బులు వసూలు చేసే రౌడీ షీటర్ల, సస్పెక్ట్ షీటర్ల లను, కేడీ లను ఉక్కు పాదంతో అణచివేసే చర్యలను జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈరోజు ఆదిలాబాద్ సబ్ డివిషనల్ అధికారులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరం తో మరియు ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మాణానికి ప్రతి ఒక్క పోలీసు పూర్తిస్థాయిలో కృషి చేయాలని సూచించారు. ఈ సంవత్సరం జిల్లాలో దాదాపు 141 కేసులలో 290 మంది నిందితులను అరెస్టు చేయగా వారి వద్ద నుండి దాదాపు 40 కిలోల గంజాయి 2200 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన పండించిన వ్యాపారం చేసిన సేవించిన చట్టపరంగా కఠిన చర్యలతో అణచివేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని పండించిన వారు చట్ట ప్రకారం జైలుకు వెళ్లాల్సిందే అని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో రౌడీలు సస్పెక్ట్ లు ప్రతివారం తనిఖీ చేస్తూ వారి కదలికలను పరిశీలించాలని, ఎలాంటి సందర్భంలోనైనా అమాయకులను, ప్రజలను హింసించిన, మోసం చేసిన, దౌర్జన్యం చేసిన వారిపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నమోదైన రౌడీ షీటర్లు ఎలాంటి నేరాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తనతో ఉన్న వారిపై రౌడీ షీట్లు ఎత్తివేసే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి గ్రామం నందు విలేజ్ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరిస్తారని గ్రామాలలో జరుగు రాజకీయ ఆసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమాచారాన్ని సేకరించి ముందస్తు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న గన్ లైసెన్సుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. నేరం చేసిన ప్రతి ఒక్క నిందితుని వేలిముద్రలను నమోదు చేసి ఆన్లైన్ నందు రికార్డు చేయాలని సూచించారు. గతంలో తరచూ నేరాలకు పాల్పడే వారిపై బైండోవర్లు చేస్తూ కట్టడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు సర్కిల్ ఇన్స్పెక్టర్లు అన్ని పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# A1 మొబైల్ షాపును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండల కేంద్రానికి చెందిన ఖదీర్ ఏర్పాటు చేసుకున్న A1 మొబైల్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని ఎమ్మెల్యే సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, నాయకులు సురేందర్ తదితరులు ఉన్నారు

# జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్ధం కాని సందిగ్దంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

# టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!





నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహి తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహి టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

# చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరఫున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాది నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.




# నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్ధాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com